# మార్కెట్లోకి హేవల్స్ రియో స్విచ్చస్



**హెవల్స్ స్విచ్‌లను, స్విచ్‌గీర్‌లను విడుదల చేస్తున్న అనీల్‌శర్మ, మోహనన్**

కొరుక్కుపేట, న్యూస్‌లైన్: ఎలక్ట్రికల్ వస్తువుల ఉత్పత్తిరంగంలో ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగిన హెవల్స్ ఇండియా లిమిటెడ్ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ప్రీమియం కన్వెన్షనల్ స్విచ్‌లను రియో పేరుతో రాష్ట్ర మార్కెట్‌లోకి విడుదల చేసింది. మంగళవారం నగరంలోని హెవల్స్ ఇండియా లిమిటెడ్ బ్రాంచ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ కంపెనీ ప్రతినిధులు అనీల్‌శర్మ, మోహనన్‌లు రియో స్విచ్‌లను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా అనీల్‌శర్మ మాట్లాడుతూ ప్రీమియం క్వాలిటీతో పాటు, ఇన్నోవేషన్ టెక్నాలజీతో కూడిన విధంగా డిజైన్ చేసి రియో స్విచ్‌లను తయారు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని రీటైల్ షాపులలో రియో స్విచ్‌లు, స్విచ్‌గేర్, పాకెట్స్‌ను అందుబాటు ధరలలో ఉంచామన్నారు. వచ్చే రెండేళ్లలో 300 కొత్త హెవల్స్ గెలక్సీల ఏర్పాటే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. మోహనన్ మాట్లాడుతూ 2014 నాటికి కొత్తరకం లైటింగ్, ఫ్యాన్‌ల ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలో 300 సిటీలలో హెవల్స్ సర్వీస్ సెంటర్‌ల ద్వారా సేవలందిస్తున్నామని చెప్పారు.